సోషల్ మీడియాపై నిఘా .!

- వివాదాస్పద పోస్టులు పెడితే చర్యలు : తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్

తాండూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త : సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని, ఎవరైనా శృతిమించి వివాదాస్పద పోస్టులు పెడితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ హెచ్చరించారు. సోషల్ మీడియా వేధికగా వాట్సాఫ్, ఫేస్‌బుక్‌లలో కొందరు అనవసరంగా ఒకరిపై ఒకరు రాజకీయ నాయకులకు సంబంధించి వ్యక్తి గత విమర్శలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆలాంటి వాటిపై పోలీసు శాఖ ప్రత్యేకంగా నిఘా ఉంచడం జరిగిందని అన్నారు. ఒకరిపై ఒకరు రెచ్చగోట్టేలా అసభ్యకర పోస్టులు పెడితే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అసభ్యకర పోస్టులపై ఫిర్యాదులు చేసినా చేయకపోయినా పోలీసు శాఖ దృష్టికి వస్తే ఆ వ్యక్తులపై తప్పకుండా సుమోటో కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోసల్ మీడియాను ఏదైనా మంచికి ఉపయేగింయుకోవాలి తప్పా... వ్యక్తి గతంగా విమర్శలకు పోవద్దని డిఎస్పీ తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

నాకు ఓ రోజు వచ్చిందోచ్.... ఇక మీకు అంతే



- నా పేరు టమాట... నేను వినను ఎవరి మాట
- ప్రస్తుతం సామాన్యులకు అసలే అందనంట

షాద్‌నగర్, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :
ఓ ప్రజలారా... ఒక్క మాట... నా పేరు టమాట... నేడు వినను ఎవరీ మాట... నాకు ఓ రోజు వస్తుందోచ్ అంటే అది ఇదేనంటా... 5, 10, 20, 30, 50, 70, 100, 150, 200 250 ఇవీ ఏదో మ్యాచ్‌లో మీ అభిమాన క్రికెటర్లు ధోని, కోహ్లి, రోహిత్ కొట్టిన ఫోర్లు సిక్సులు కావండీ.... గత మూడు నెలల నుంచి నా పెరుగుతున్న రేటు తీరు. దేశ వ్యాప్తంగా నా పేరు మారుమ్రోగిపోతుంది... ఎవరీ నోట విన్నా నా మాటే... టమాట రేటు ఎంత అనీ... నా గురించి సోషల్ మీడియాలో సహితం తేగ వెతికేస్తూ మీమ్స్ సహితం చేస్తున్నారు తెలుసా.... మీరు వండుకునే కూరగాయాలు పుల్లగా ఉన్న... కారంగా ఉన్న... అది ఏదైనా సరే వెంటనే నన్ను కట్ చేస్తారు హాయిగా వండేసుకొని ఆరగిస్తారు.... కానీ...

మూడు నెలలగా నా రూటే సపరేటు....

గత మూడు నెలలుగా నా రూటే సపరేటుగా మారిపోయిందంటే అతిశయోక్తి లేదు... ఇతర కూరగాయల కన్న నా రేటు ఆకాశాన్ని తకే విధంగా ఎదిగిపోయింది. అర్జెంటుగా ఆఫీసుకు వెళ్లాలన్న... ఆకలితో త్వరగా తినాలన్న మీ ఇంట్లో కానీ, ఫంక్షన్‌లో కానీ నన్ను తప్పక వాడేస్తారు.... పండగ వచ్చినా పబ్బం వచ్చినా అగ్గువగా దొరుకుతున్నానని నన్ను ఇష్టం వచ్చినట్లు తేగా వాడేసేవారు కదా... మరీ ఇప్పుడు ఏమైంది... నా రూటే సపరేటు... నన్ను సామాన్యులు అసలే తాకలేరు అన్న విధంగా మారిపోయా. అందుకే అంటారు ప్రతి ఒక్కరి ఓ రోజు వస్తుంది ఆ రోజు నువ్వేంటో చూపించు అని... ఇప్పుడు నేను అదే చేస్తున్నా చూడండి.. అందు బాటులో ఉన్నప్పుడు నన్ను ఏవరు పట్టించుకోలేదుకదా... కనీసం అగ్గువగా దొరుకుతుంది కదా ఏవరికైనా దానం చేద్దామనే ఆలోచన కూడా చేయకుండా రోడ్డు పక్కన, చెత్త కుప్పల్లో ఎక్కడ పడితే అక్కడ ఎలా పడితే అలా పారబోసే వారు. పాపం నన్ను పండించడానికి రైతు ఎంత కష్టపడి పోతాడో మీకేం తేలుసు....?

నన్ను నమ్ముకున్నను రైతన్నకు వొమ్ము చేయను....

కష్ట కాలమైనా... మంచి కాలమైనా నన్ను నమ్ముకున్న రైతన్నను ఎప్పటికీ మోసం చేయను తెలుస్తా మీకు... దేశ వ్యాప్తంగా సరియైన సమయంలో నన్ను పంటగా వేసి అధిక లాభాలు గడిస్తు కోట్ల రూపాయలు సంపాదిస్తున్న రైతన్నలు చాలానే ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రలో నా రేటు 200కు చేరడంతో రైతన్నలు ఆనందంగా తమ పంటలుగా వేసుకున్న నన్ను రైతన్నలు ఏదేచ్ఛగా అమ్ముకొని లాభలు గడిస్తున్నారు. ఇకనైనా తెలుసుకొండి ప్రతి ఒక్కరి ఓ రోజు వస్తుందని... ఒకే ఇక చాలు.. హాయిగా నన్ను కొనండి.. తృప్తిగా వంట చేసుకొని తినేయండి. ఇంత సేపు నా కథ విన్నందుకు మీ అందరికి ధన్యవాధాలు... బాయ్....

దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ సంక్షేమ పథకాలు : మంత్రి మల్లారెడ్డి



కల్యాణ లక్ష్మి కింద చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:
దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో వేలాది కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శివాస్ ఫంక్షన్ హాలులో బుధవారం మంత్రి పాల్గొన్న కార్యక్రమంలో 17 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు 30 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. నిరుపేద యువతులు పెండ్లి చేసుకుంటే కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా రూపాయలకు పైగా నగదు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. న్యాక్ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు కుట్టులో మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి 30 మందికి కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, చింతల రాజశేఖర్, అబ్బవతి సరిత, ఎస్. రవీందర్, స్థానిక నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, ఎ. నర్సింహ, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, బి. రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారపల్లిలో 15 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నారపల్లి వీకర్ సెక్షన్ కాలనీ రోడ్డును అభివృద్ధి చేసేందుకు మంత్రి మల్లారెడ్డి తన స్వంత నిధులు 15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి తెలిపారు. బీటీ రోడ్డు నిర్మాణానికి తస్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు.

మేడ్చల్ కాంగ్రెస్‌లో ముసలం

-స్వంత పార్టీ వారే ఒకరికొకరు దూషించుకోవడంతో బయటపడ్డ వర్గ విభేదాలు

-కేఎల్ఆర్ గో బ్యాక్ అంటూ స్వంత పార్టీ నేతల నినాదాలు

మేడ్చల్, ఆగస్టు 2. ప్రభాతవార్త ః
మేడ్చల్ కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. మేడ్చల్ పట్టణానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్‌ను స్వంత పార్టీ నేతలే అడ్డుకోవడం పట్టణంలో తీవ్ర చర్చనీయంగా మారింది. మేడ్చల్ మున్సిపాలిటిలో బుధవారం మాజీ ఎమ్మెల్యే పర్యటించి వర్షానికి కూలిపోయిన ఇండ్ల బాదితులను పరామర్శించడంతో పాటు వికలాంగులను పరామర్శించి ఆర్థిక సహయం చేశారు. కాగా మేడ్చల్‌కు విచ్చేసిన కేఎల్ఆర్‌ను అడ్డుకుని స్వంత పార్టీ నేతలే నిరసనకు దిగి కేఎల్ఆర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఇన్ని రోజులు లేని నువ్వు ఎన్నికల సమయంలో రావడమేమిటని అడ్డుచెప్పారు. దీంతో స్థానిక ప్రజల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. వర్షానికి ఇండ్లు కోల్పోయిన బాదితుల కష్టాలు తెలుసుకుని ఆప్తుడిలా ఆదుకోవడానికి వచ్చిన అతనిని అడ్డుకోవడమేమిటని పలువురు ప్రశ్నించారు. పేదవారి ఇండ్లు వర్షానికి కూలిపోవడంతో పాటు కొంతమంది ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ చాపరాజు ద్వారా తెలుసుకున్న కేఎల్ఆర్ చలించి వారిని ఆర్థికంగా తనవంతు సహయం చేయడానికి రాగా స్వంత పార్టీ వారే రాజకీయాలకు పూనుకోవడం సరికాదని పలువురు అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే పార్టీలతో సంబందం లేకుండా ఇండ్లు కూలిపోయిన వారిని ఆదుకుంటే దానికి ఓట్లను ముడిపెట్టడం సరికాదన్నారు. కాగా ఆ పార్టీ నాయకులు మాత్రం స్థానికేతరుడైన కేఎల్ఆర్ గతంలో మేడ్చల్ నుండి పోటీ చేసి తమ రాజకీయాన్ని దెబ్బతీశాడని, ప్రస్తుతం కూడా ఆయన ఇక్కడి నుంచే ఎన్నికల్లో నిలబడాలని ప్రణాళికలు రూపొందించుకుంటున్నాడని వాగ్వివాదానికి దిగారు. రెండు గ్రూపుల మద్య కొద్దిసేపు తీవ్రస్థాయిలో దూషించుకున్నారు. అనంతరం ఎవరికి వారు వెళ్లిపోయారు. కాని ప్రజలు మాత్రం కాంగ్రెస్‌లో స్వంత పార్టీలో పోరును చూసి తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

నాలల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి.

మహేశ్వరం, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :
మహేశ్వరం నియోజకవర్గంలో రెండవ విడతలో చేపట్టే నాలల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృషితో నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని, ప్రజలకు సమస్యలు లేకుండా కృషి చేస్తున్నామన్నారు. నాలాల అభివృద్ధిపై వరుసగా రెండవ రోజు మంత్రి సెక్రటేరియట్‌లోని ఛాంబర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఇప్పటికే మొదటి విడతలో 110 కోట్లతో చేపడుతున్న నాలాలతోమంచి ఫలితాలు వస్తున్నాయని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇటీవల వర్షాలకు అక్కడక్కడ నెలకొన్న పరిస్థితులను అంచనా వేసి భవిష్యత్తులో వరద కష్టాలు శాశ్వతంగా దూరం అయ్యేలా రెండవ విడతలో నాలాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్, మీర్‌పేట్ కార్పోరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలలో అవసరం ఉన్న మేరకు నూతనంగా వరద నీరు సాఫీగా పోయేలా నాలాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీపూయటీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, ఎస్ఎన్డీపీ అధికారులు, కార్పోరేషన్లు, మున్సిపాలిటీల కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు తితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో సంక్షేమ పాలన

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి - రూ.81 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహేశ్వరం, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం మండలంలో మన ఊఉ మన బడిలో భాగంగా అభివృద్ధి చేసిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.81లక్షలతో జడ్పీ ఛైర్మన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణరాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లలాంటిదని అన్నారు. అన్నికులాల, మతాలకు తెలంగాణ రాష్ట్రంలో సముచిత స్థానం కలిపిస్తున్న ఏకైక రాష్ట్రం ఒక్క తెలంగాణనే అని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇతర పార్టీల నాయకులు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని అన్నారు. తెలంగాణలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకు అందుతున్నాయని అన్నారు. నియోజకవర్గాన్ని ఒక ప్రణాళికబద్దంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని ఆమె తెలిపారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. మహేశ్వరం పాఠశాలలో కాసేపు మంత్రి విద్యార్థులతో మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్, సహకారా బ్యాంక్ చైర్మన్ మంచెపాండు యాదవ్, తహసీల్దార్ మహాబూబ్ అలీ, ఎంపీడీఓ నర్సింహులు, డీఈఓ సుసీందర్‌రావు, ఎంఈఓ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ ఆనందం, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు అంగోతు రాజు నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, శివగంగ, దేవాలయ ఛైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, సర్పంచులు మెగావత్ రాజునాయక్, శివరాజ్‌నాయక్, మోతీలాల్ నాయక్, ముక్కెర యాదయ్య, నాయకులు కరోళ్ల చంద్రయ్య, వొత్తుల రఘుపతి, మంత్రి రాజేష్, వీరానాయక్, కంది రమేష్,బండారు లింగం, గుత్తి పాండు, మినాజ్‌పటేల్ పాల్గొన్నారు.

ప్రభుత్వం అందించే సహాయక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రభుత్వం అందించే సహాయక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం మహిళ,శిశు,వికలాంగులు,వయోవృద్ధులు ,ట్రాంజెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా సెలెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఏప్రిల్ 2022-23 సంవత్సరంలో సహాయ పరికరాల కోసం అర్హులైన దివ్యాంగుల దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందన్నారు.దీనిలో భాగంగా ఐదు రకాల సహాయ పరికరాలు జిల్లా మంజూరు అయినందున జిల్లా ఎంపిక కమిటీ దివ్యాంగుల విద్య,దివ్యంగా లోపం శాతాన్ని బట్టి జిల్లా స్థాయి ఎంపిక కమిటీ అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.జిల్లా మంజూరైన 10 రిట్రో ఫిట్టర్ మోట్రైజెడ్ వెహికిల్స్,8 బ్యాటరీ వీల్ చైర్స్,5లాప్‌టాప్‌లు,13 ఫోర్ జి.స్మార్ట్ ఫోన్స్,1 డ్రైజీ ప్లేయర్స్,19 ట్రై సైకిల్స్,3వీల్ చైర్స్,37 ఊత కర్రలు,13 వినికిడి పరికరాలు ,15 వాకింగ్ స్టిక్స్,3 స్మార్ట్ కేన్స్,8 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హతల మేరకు ఎంపిక చేసి రాష్ట్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.సహాయక పరికరాలు వచ్చిన పిదప అర్హులైన దివ్యాంగులకు పంపిణీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి,డిఆర్‌డిఓ అడిషనల్ పిడి నర్సింలు,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పల్వన్ కుమార్,మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ మేఘా గాంధీ,ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వెంకటేష్,పాల్గొన్నారు.

ఏ4 రిటైల్ షాపుల లైసెన్స్ ప్రక్రియను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి

- టెలి కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎస్ శాంతికుమారి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరీష్

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :
2023-25 సంవత్సరాలకు ఏ 4 రిటైల్ షాపుల లైసెన్స్ ప్రక్రియను షెడ్యూలన ప్రకారం పూరినత చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సీఎస్ శాంతికుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జీఓఎం.ఎస్. నెం.86 ద్వారా మధ్యం పాలసీ విడుదల చేయడం జరిగిందని ఈ పాలసీ 2023-25 వరకు కొనసాగుతుందని, ఇందుకు గాను షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లు గౌడ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే షాపుల లాటరీలు తీయాలన్నారు. ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని సీఎస్ అన్నారు. ఈ నెల 4న నోటిఫికేషన్ విడుదల చేసి అదే రోజు నుంచి ఈనెల 18 సాయంత్రం 6 గంటల వరకు అన్ని పని దినాలలో ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. లైసెన్స్‌ల లాటరీ ప్రక్రియ ఈ నెల 21న చేపట్టాలని సీఎస్ తెలిపారు. ఏ4 రిటైల్ షాపులకు ఎక్సైజ్ ట్యాక్స్ మొదటి వాయిదా మొత్తం ఈ నెల 21, 22 తేదీల్లో చెల్లించాల్సి ఉంటుందని, నవంబర్ 30 నుంచి కొత్త షాపులకు స్టాక్ విడుదల చేయనున్నట్లు డిసెంబర్ 1 నుంచి షాపులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ కలెక్టర్లను ఆదేశించారు. టెలికాన్సరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ... తమరి ఆదేశాల ప్రకారం ఏ4 రిటైల్ షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 5 శాతం ఎస్టీలకు, 10 శాతం ఎస్సీలకు 15 శాతం గౌడలకు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. గౌడ, ఎస్సీ, ఎస్టీలకు షాపుల కేటాయింపుకు గురువారం లాటరీ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ప్రక్రియ మొత్తం పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవీ, సోషల్ వెల్ఫేర్ అధికారి, ఎక్సైజ్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పలువురు తహసీల్దార్‌ల బదిలీలు

-బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ అమోయ్‌కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు2,ప్రభాతవార్తః
రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తర్వుల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన పలువురు తహశీల్దార్‌లను రివీలింగ్ ఇతర జిల్లాల నుంచి వచ్చిన అధికారుల నుంచి రిపోర్టులు స్వీకరించి వారికి ఆయా మండలాల్లో పోస్టింగ్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్ జారీ చేశారు.ఈ మేరకు జిల్లాలో పనిచేస్తున్న తహశీల్దార్‌లను పరిపాలన ప్రతిపదికన బదిలీ చేస్తూ కలెక్టర్ రివీలింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ రిలీవ్ చేసిన తహశీల్దార్ల వివరాలు ఇలా ఉన్నాయి.పదోన్నతిపై డిప్యూటి కలెక్టర్‌గా ఉన్న లక్ష్మీని భద్రాచలం స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌గా,డిప్యూటి కలెక్టర్‌గా ఉన్న పద్మప్రియను నిర్మల్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ అయ్యారు.ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జిల్లా నుంచి బదిలీ అయిన తహశీల్దార్‌లను రిలీవ్ పోస్టింగ్ ఇస్తూ జారీ చేశారు.ఆయా జిల్లాల నుంచి వచ్చిన తహశీల్దార్‌లు జిల్లాకు బదిలీపై రాగా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.వారిలో హైదరాబాద్ జిల్లాలో తహశీల్దార్‌లుగా ఉన్న శైలజను మేడ్చల్‌కి,హైదరాబాద్ తహశీల్దార్‌గా ఉన్న హసీనాను మేడిపల్లికి,జనగామ తహశీల్దార్‌గా పూల్సింగ్ బాచుపల్లికి,నల్గొండ జిల్లాలోని తహశీల్దిర్ సైదులుకు కుత్బుల్లాపూర్,నల్గొండ జిల్లా తహశీల్దార్ కృష్ణారెడ్డిని ఉప్పల్ రంగారెడ్డి జిల్లా తహశీల్దార్ సుచరితను దుండిగల్ గండిమైసమ్మ మండలానికి,రంగారెడ్డి జిల్లా తహశీల్దార్ రాంమోహన్,జిల్లా కలెక్టరేట్ ఏఓగా,రంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీనివాస్ బాలానగర్,రంగారెడ్డికి ,చెందిన అశోక్‌కుమార్ అశోక్‌కుమార్,వికారాబాద్ జిల్లాకు చెందిన సుధా లింగాలకు అల్వాల్‌కు,సంగారెడ్డి జిల్లాకు చెందిన స్వామిని కూకట్‌పల్లి,సంగారెడ్డి జిల్లాకు చెందిన సుజాతను కాప్రాకు,మేడ్చల్ జిల్లాకు చెందిన క్రిష్ణను ఘట్‌కేసర్,మేడ్చల్ జిల్లాకు చెందిన వెంకటేశ్వరరావును కీసర డిఏఓగా బదిలీ చేస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లా నుంచి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన తహశీల్దార్‌లుః

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మహిపాల్‌రెడ్డిని జనగాం జిల్లాకు సంజీవరావును సంగారెడ్డి జిల్లాకు ఎస్తేర్ అనితను సంగారెడ్డి జిల్లాకు నాగమణిని,సంగారెడ్డి జిల్లాకు గౌరివత్సలను సంగారెడ్డి జిల్లాకు సరితను సంగారెడ్డి జిల్లాకు బదిలీ చేయగా సురేందర్‌ను రంగారెడ్డి జిల్లాకు గోవర్ధన్‌ను రంగారెడ్డి జిల్లాకు గౌతమ్‌కుమార్‌ను రంగారెడ్డి జిల్లాకు అహల్యను హైదరాబాద్ జిల్లాకు బదిలీ చేశారు.ఈ మేరకు బదిలీ అయిన తహశీల్దార్‌లకు రిలీవ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

బస్సు కోసం విద్యార్థుల ధర్నా

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 2,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామానికి ఆర్‌టిసి బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థులు లాల్‌పహాడ్ చౌరాస్తాలో దర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి తమ గ్రామానికి బస్సు రావడం లేదని అన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేవపోవడం వల్లన ఇతర ప్రాంతాలకు వెల్లి చదువుకోవాలంటే ఇబ్బందిగా ఉందని అన్నారు. విద్యార్థులు చేస్తున్న దర్నాకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డిలు మద్దతు పలికారు. దర్నా విషయం చేరుకున్న ఎస్ఐ సక్రం ఆర్‌టీసి డిఎం ఉషారాణితో పోన్‌లో మట్లాడాడు. తుమ్మలపల్లి, లచ్చంపేట గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తానని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



లాల్‌పహాడ్ రోడ్డుపై దర్నా చేస్తున్న విద్యార్థులు

బాలకార్మిక రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం : జిల్లా కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
బాలకార్మిక రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఓ ప్రకటనలో మాట్లాడుతూ.... జిల్లాలో జూలై 1 నుండి 31వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లాలో 104 మంది బాలలను సంరక్షించినట్లుగా జిల్లా ఎస్పీ కోటి రెడ్డి తెలిపారు. 104 మంది బాలలలో 97 మంది మగ పిల్లలు,7 గురు బాలికలను గుర్తించడం జరిగిందని ఇందులో ఇతర రాష్ట్రానికి చెందినవారు ఇద్దరు బాలురు ఉన్నారని వ్యాపార సముదాయాలలో,పరిశ్రమలలో మరియు ఇతర ప్రదేశాలలో బాల బాలికలతో పనులు చేయిస్తున్న 6మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.బాలకార్మిక రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ ఆపరేషన్ లో పోలీస్ శాఖ,విద్యాశాఖ,రెవెన్యూశాఖ,కార్మిక శాఖ బాలల రక్షణ విభాగం అధికారు లు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఉన్న కార్మికులను గుర్తించి వాళ్లని బడిలో చేర్పించేందుకు అందరూ కృషి చేశారని పేర్కొన్నారు.బాల కార్మిక వ్యవ స్థను ప్రోత్సహి

అనిమల్ బర్త్ కంట్రోల్ రూం పనులు త్వరగా చేయాలి

అనిమల్ బర్త్ కంట్రోల్ రూం పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర, ఆగస్టు2, ప్రభాతవార్తః

అనిమల్ బర్త్ కంట్రోల్ రూం పనులను త్వరగా పనిచేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం పనులలో నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్, డిఈఈ రఘు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

గ్రామ పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న 4వ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి

కీసర, ఆగస్టు2, ప్రభాతవార్తః

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కీసర 4వ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం కార్మికులకు బోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి వైఖరిని ఖండించి వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని అన్నారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో తీవ్ర పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్, యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్‌యాదవ్, నాయకులు చిక్కుడు రమేష్, అన్వర్ పాషా, కర్రె బిక్షపతి, మునుగంటి భానుచారీ తదితరులుచ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలి

కీసర, ఆగస్టు2, ప్రభాతవార్తః

ప్రతి ఒక్క రైతు తన పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని అన్ని పశువులకు ఉచిత నట్టల నివారణ మందులు ఇవ్వడం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు గ్రామంలో 15 రోజుల పాటు ఇవ్వడం జరుగుతందన్నారు. పశువుల డాక్టర్లు ప్రతి దొడ్డి దగ్గరకు వచ్చి ప్రతి పశువులకు టీకాలు ఇవ్వడం జరుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ రవి ప్రకాష్, విఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలి

సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర, ఆగస్టు2, ప్రభాతవార్తః

ముఖ్యమంత్రి సహాయనిధిని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్‌వి ఉపాధ్యక్షులు చీర వినోద్ ఆద్వర్యంలో చీర్యాల గ్రామానికి చెందిన బత్తుల పూజితకు సీఎం సహాయనిధి కింద 47 వేల రూపాయలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు చీర వినోద్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రైవేటు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించడానికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

విద్యార్థులకు బహుమతులు అందజేసిన చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి

మేడ్చల్, ఆగస్టు 2, ప్రభాతవార్త ః

విద్యార్థులు ప్రతి నిత్యం చదువుపై దృష్టిని కేంద్రీకరించి ఏర్పర్చుకున్న లక్ష్యసాధన దిశగా పయనించాలని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని శ్రీనివాస కళ్యాణ మండపంలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశను నిరాశ చేయకుండా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని తెలిపారు. జీవితంలో ఓ లక్ష్యాన్ని ఏర్పర్చుకుని అందుకు అనుగుణంగా కష్టపడి చదువుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, కమలాకర్‌రెడ్డి, దేవరాజ్, గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ పర్యటనకు నందారెడ్డి ఎంపిక

మేడ్చల్, ఆగస్టు 2, ప్రభాతవార్త ః వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వివిద ఆంశాలపై అధ్యాయనం చేయడానికి ఇజ్రాయిల్ వెలుతున్న బృందంలో మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారెడ్డి నందారెడ్డి ఎంపికయ్యారు. రాష్ట్రం నుండి ఉన్నత స్థాయి అధికారులతో పాటు ఎన్నికైన ముఖ్య రైతు సమితి నాయకుల్లో నందారెడ్డి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలోని హర్టికల్చర్ శాఖకు చెందిన అధికారులు ఇజ్రాయిల్ దేశంలో సాగుతున్న వ్యవసాయంపై కొత్త పద్ధతులు తెలుసుకునేందుకు గాను ఆగస్టు 5 నుండి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు పర్యటించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. 30 మంది ప్రతినిధులు ఉన్న ఈ బృందానికి ఉద్యానవన శాఖ డైరెక్టర్ హన్మంత్‌రావు నాయకత్వం వహించనున్నారు. ఈ బృందంలో రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, పలు జిల్లాలకు చెందిన రైతుబందు కో ఆర్డినేటర్లు బయలుదేరి వెళ్లనున్నారు. దీనికి గాను నందారెడ్డి ఎన్నికకావడం పట్ల జిల్లాలోని పలువురు నేతలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

వంతెన పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయిస్తాం

-బాధితులకు పరిహారం, స్థలాలు ఇచ్చేలా కృషి : మంత్రి

ఘట్‌కేసర్, ఆగష్టు 2, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో గత 14 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రైల్వేవంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ రోడ్డులో బుధవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆర్ఓబీ పెండింగ్ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. పాత కాంట్రాక్టర్‌ను రద్దు చేసి మిగులు పనుల కోసం రూ.9.65 కోట్లతో తిరిగి టెండర్ వేయగా కెఎస్ఆర్ ఇన్ఫ్రా హోల్డింగ్స్ సంస్థ ఆర్ఓబీ పనులను దక్కించుకున్నది. ఈమేరకు గురుకుల్ వైపు వంతెన పిల్లర్ల వద్ద మంత్రి వంతెన పెండింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో గురుకుల్ గేట్ నుంచి డీజే శబ్దాలు, నినాదాలు చేస్తూ మంత్రి మల్లారెడ్డికి స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించగా ఆర్ఓబీని మూడు నెలలలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మేడ్చల్ నియోజకవర్గంలో పతి గ్రామంలో సీసీ రోడ్లు వేసి దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్‌లోని గ్రామదేవతల దేవాలయాలు, ఈద్గాలు, వివిధ కులాల స్మశానవాటికలు, కమ్యూనిటీ భవనాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని, 41 వేల మంది కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఓఆర్ఆర్ చుట్టూ 158 కిలోమీటర్లు ట్రాఫిక్ సమస్య నివారణకు మెట్రో మంజూరు చేశారని ఉప్పల్ నుంచి బీబీనగర్ వరకు మెట్రోరైలు ఏర్పాటుకు సీఎం ప్రకటించారని తెలిపారు. ఉప్పల్ చౌరస్తా నుంచి సీపీఆర్ఐ వరకు ఆరున్నర కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్‌ను కేంద్ర ప్రభుత్వం చేపట్టి గత 5 సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి చేయలేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ-టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కారిడార్ నిర్మాణంలో జాప్యంపై పార్లమెంట్‌లో మాట్లాడలేదని వారికి చిత్తశుద్ధి లేదని మంత్రి విమర్శించారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో 9 ఏళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కాంగ్రెస్, బిజెపి నేతలు ప్రభుత్వంపై

ఘట్‌కేసర్‌లో ఆర్ఓబీ పెండింగ్ పనులను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారిని ప్రజలు నమ్మేస్థితిలో లేరని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. ఈపందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కీసర ఆర్‌డిఓ రాజేశ్‌కుమార్, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాసమూర్తి, డీఈ రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్‌చైర్మన్లు పలుగుల మాధవ రెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపాలిటీలు, మండలపార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మందడి సురేందర్‌రెడ్డి, ఎన్. రమేశ్, నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, ఆర్అండ్‌బి ఏఇ శ్రీనివాస్‌రెడ్డి, కాంట్రాక్టర్ కొంతం సత్తిరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, చింతల రాజశేఖర్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, అక్రమ్‌అలీ, సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు పెర్సీబాయి, వెంకటేశ్, రాజేశ్, మాజీ ఎంపిటిసిలు నర్సింగ్‌రావు, గోపాల్‌రెడ్డి, సోసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్లు లక్ష్మారెడ్డి, ధర్మారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

-అతివేగం,డ్రంక్ అండ్ డ్రైవ్‌తోనే రోడ్డు ప్రమాదాలు
-ఫిట్నెస్,లైసెన్స్ ఉంటేనే వాహన బీమా వర్తింపు
-రోడ్డు ప్రమాదాల నివారణపై డ్రైవర్‌లకు అవగాహన
-పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

కొడంగల్, అగష్టు 2ప్రభాతవార్త

వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయడం అందరి క్షేమమని, అతివేగం, మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవని పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆటో, స్కూల్ వ్యాన్ తదితర వాహనాల డ్రైవర్‌లకు వాహన చట్టం, ప్రమాదాలకు కారణాలు, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై డ్రైవర్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు డ్రైవర్‌లు సురక్షితంగా ప్రయాణాలు కొనసాగిస్తే అందరు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత కాలంలో అనుభవం లేకుండా అజాగ్రలతో వాహనాలు నడుపడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. అకతాయి తనంతో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని, తద్వారా ఎంతో మంది కుటుంబాలకు విషాదాన్ని మిగుల్చుతున్నట్లు పేర్కొన్నారు. గడిచిన 7 నెలల కాలంలో జిల్లా పరిధిలోని చన్‌గోముల్ నుంచి కొడంగల్‌లోని కర్నాటక సరిహద్దు వరకు గల జాతీయ రహదారిపై సుమారు 70 మంది మృతిచెందినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, నిర్లక్ష్యంగా వాహనాలను పడుపడం వల్ల వారు ప్రమాదానికి గురి కావడంతో పాటు ఎదుటి వారి ప్రమాదానికి కారణమవుతున్నట్లు తెలిపారు. అంతేగాక అధికంగా సంపాదించాలనే నెపంతో అటో డ్రైవర్‌లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వాహనాలను నడుపుతున్నారని, దీంతో వాహనాన్ని కంట్రోల్ చేయలేక ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణాలు చేయాలని, వాహనానికి సంభందించిన అన్ని దృపత్రాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. గత రెండు రోజుల క్రితం కొడంగల్ పట్టణంలో ఆటో బోల్తాపడిన ఘటనలో 19 మంది విద్యార్థులు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకున్న నేపథ్యంలో డ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్(ఎంవీఐ) లావణ్య మాట్లాడుతు వాహనాల దృవపత్రాలు తప్పని సరిగా క్యారీ చేయాలని, పరిమితికి మించి ప్రయాణాలు చేస్తే వాహనన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులను తరలించే స్కూల్ బస్‌లకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ ఉండే విధంగా చూసుకోవాలని, బస్‌లో ప్రయాణించే ప్రతి విద్యార్థి ప్రాణం డ్రైవర్‌పై అధారపడి ఉంటుందని అనుభవం ఉన్న డ్రైవర్‌లను మాత్రమే నియమించుకోవాలని సూచించారు. వాహన భీమా ఉన్నంత మాత్రాన సరిపోదని, ఫిట్‌నెస్, లైసన్స్ తప్పనిసరి అని తెలిపారు. ఏదేని ప్రమాదం సంభంవించినప్పుడు సరైన పత్రాలు ఉంటేనే భీమా వర్తిస్తుందన్నారు. జిల్లా పరిధిలో సుమారు 200 స్కూల్ బస్‌లు ఉన్నాయని, అందులో 140 వరకు మాత్రమే స్కూల్ బస్‌లకు ఫిట్‌నెస్ పూర్తి కాబడినట్లు తెలిపారు. మిగితా వాటికి సంభందించి స్కూల్ యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, ఇచ్చిన సమయం తరువాత స్పందించని పక్షంలో బస్‌లను సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు. అదాయం ముఖ్యం కాదని, సురక్షిత ప్రయాణానికి చర్యలు తీసుకోవాలని డ్రైవర్‌లకు సూచించారు. అనంతరం వాహనాలతో పాటు వాటికి సంభందించిన దృవపత్రాలను అధికారులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఐ ఏ.రాములు, బొంరాస్‌పేట్ ఎస్సై శంకర్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వరదముంపు బాధితులకు గ్యాస్‌స్టౌవ్‌ల సరఫరా

తుర్కపల్లి నుంచి వరద ప్రాంతాలకు గ్యాస్‌స్టౌలను తరలిస్తున్న సర్పంచ్ కవిత గోపాల్‌రెడ్డి తదితరులు

శామీర్‌పేట్, ఆగష్టు 2, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లాలో వర్షాల కారణంగా నిరాశ్రయులైన బాధితులకు తుర్కపల్లి సర్పంచ్ జీడిపల్లి కవిత గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్యాస్‌పొయ్యిలను అందించేందుకు వెళ్లారు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు భూపాలపల్లి జిల్లా మెరంచం గ్రామస్థులు ఇళ్లు ముంపుకు గురై నిరాశ్రయులు కాగా వారిని ఆదుకునేందుకు శామీర్‌పేట్ మండలం తుర్కపల్లి నుంచి 150 గ్యాస్‌స్టౌ, పైపులు, రెగ్యులేటర్లను తీసుకొని అక్కడికి వెళ్లారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ యూసుప్‌బాబా, వార్డుసభ్యులు చంద్రారెడ్డి, వివిధ పార్టీల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, ప్రతాపరెడ్డి, పోనిరాజ్, వెంకటేశ్, ప్రసాద్, సంజీవ, మహేందర్, మహేశ్, అమరేందర్, వెంకట్‌రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెలబ్రిటీవిల్లాలో చోరీ..బంగారం, వెండి మాయం

శామీర్‌పేట్, ఆగష్టు 2, ప్రభాతవార్త: తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి బంగారం, వెండి అపహరించుకుపోయిన సంఘటన శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట్‌లోని సెలిబ్రిటీవిల్లాలో నివాసం ఉంటున్న దాసరి మహేందర్‌రెడ్డి జూలై 24వ తేదీన తన కుటుంబంతో కలిసి న్యూ జీలాండ్‌లో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లారు. కాగా మహేందర్‌రెడ్డి వ్యాపారభాగస్వామైన చింతల రంగారెడ్డి మహేందర్‌రెడ్డి సూచన మేరకు సెలిబ్రిటీలోని విల్లాను శుభ్రం చేయడానికి బుధవారం ఉదయం వెళ్లగా ప్రధాన తలుపు తెరచి ఉండగా లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో దుస్తులు, వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. దీంతో రంగారెడ్డి, విల్లా యాజమాని మహేందర్‌రెడ్డికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. బీరువాలోని 10.5 తులాల బంగారు అభరణాలు, కిలోన్నర వెండి వస్తువులు, కొంత నగదు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. గత వారం రోజులుగా ఇంట్లో ఎవరు లేకపోవడంతో తాళం తొలగించిన దుండగులు దొంగతనానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేయడంతో శామీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

ఉరివేసుకుని మహిళ మృతి

శంకర్‌పల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఉరివేసుకుని మహిళ మృతి చెందిన సంఘటన పర్వేద గ్రామంలో చోటు చేసుకుంది. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతోష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పర్వేద గ్రామానికి చెందిన న్యాలట లింగమ్మ (55)కు వారి పాలి వారితో గత ఏడాదిగా భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. అదే విషయంలో గత నెల 31న చేను వద్ద పని చేసుకుంటుండగా పాలి వారు వచ్చి గొడవ పెట్టుకుని బూతులు తిట్టగా మృతురాలు మనస్థాపానికి గురై బుదవారం నాడు ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో టవల్‌తో ఉరివేసుకుని చనిపోయింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని వినతి

ఘట్‌కేసర్, ఆగష్టు 2, ప్రభాతవార్త: మేడ్చల్ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. టీయూడబ్ల్యుజే (ఐజేయూ) రాష్ట్రకార్యవర్గసభ్యులు ఎం.వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జిలా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.బాల్‌రాజు, డి.వెంకట్‌రాంరెడ్డిల ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంత్రిని క్యాంపుకార్యాలయంలో కలిసి సమస్యలపై చర్చించారు. మేడ్చల్ నియోజకవర్గంలో మండలాల వారిగా విలేకరులకు ఇళ్లస్థలాలు, మల్లారెడ్డి నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్స కోసం ఆరోగ్యకార్డులు జారీ చేసేందుకు సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యుజే జిల్లా సంయుక్త కార్యదర్శులు డి.రాజురెడ్డి, వి.గోవింద్‌రాజ్, మేడ్చల్ ప్రధానకార్యదర్శి కె.గణేశ్, కార్యవర్గసభ్యులు జి. సత్యనారాయణ, జర్నలిస్టులు రాజిరెడ్డి, నిరంజన్, రమేశ్, యాదగిరి, రామకృష్ణ, రమేశ్, నర్సింగ్‌రావులతో పాటు మేడిపల్లి మండల విలేకరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో మేలు: మంత్రి

ఘట్‌కేసర్, ఆగష్టు 2, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు రూ.1,00,116ల చెక్కులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి సంబంధించి 17, మండలానికి చెందిన 11 మందికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి చెక్కులను అందజేశారు. ఆడపిల్ల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా సీఎం కేసీఆర్ కెఎల్, ఎస్ఎం పథకాలను అమలు చేసి పేద కుటుంబాలకు లక్షా 116 రుపాయలు ఇస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ రాజేశ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, గిర్దావర్ అలేఖ్య, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు చిలుగూరి మంకయ్య, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, సొసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసీలు మేకల నర్సింగ్‌రావు, మంకం రవి, కందుల కుమార్, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచులు బోనకూర్తి అర్జున్, బొడ్డు నాగార్జున్, వార్డుసభ్యులు వర్త్య పవన్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా స్వశక్తిగా ఎదగాలి

- ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్, ఆగస్టు 2, (ప్రభాతవార్త) : మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలని అప్పుడే కుటుంబమైన, రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందుతాయని ఫరూఖ్‌నగర్ మండల జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల మహిళా సమాఖ్య 20వ జనరల్ బాడీ సమావేశాన్ని స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి హాజరై మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా ఎదగాలని, పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆయన సూచించారు. కుటుంబ ఉన్నతికై మహిళలు సహితం నచ్చిన రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలన్నారు. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రగతి నివేదికను మండల సమాఖ్య అధ్యక్షురాలు అనురాధ చదివి సభ్యులందరికీ వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ ఫైనాన్స్ మేనేజర్ లక్ష్మీ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నిర్మల, ఏపీఎం నగేష్, సీసీలు వెంకటయ్య విజయం, కృష్ణయ్య, అమృతమ్మ, శివకుమార్, విగ్నేశ్వరీ, ప్రభావతి, అలివేలు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

ఆఫీస్ బేరర్స్ ఎన్నికల కోసం సర్వసభ్య సమావేశం

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఆగస్టు 5న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యుల, ఆఫీస్ బేరర్స్ ఎన్నికల నిమిత్తం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్నికల అధికారి లింగ్యా నాయక్

హెల్త్‌సెంటర్‌లో తల్లిపాలపై అవగాహన

తలకొండపల్లి ఆగస్టు2,ప్రభాతవార్త :
ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ హెల్త్ సెంటర్‌ల్లో తల్లులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిరుమల ఏఎన్ఎం సువర్ణ,సుజాత, అంగన్‌వాడీ టీచర్ నస్రిన్ బేగం,ఆశావర్కర్లు,సరస్వతి కవిత, తల్లులు పాల్గొన్నారు.

తాళగుట్ట తండాలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

తలకొండపల్లి ఆగస్టు2,ప్రభాతవార్త :
గ్రామాల అభివృద్ధి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండలంలోని పడమటి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని తాళగుట్ట తండాలో గ్రామపంచాయతీ నిధులు నుండి 60లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులను సర్పంచ్ బుచ్చి కృష్ణ నాయక్‌తో కలిసి ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పుల్యా నాయక్,వార్డు మెంబర్ శంకర్ నాయక్,రాగు నాయక్,గోపాల్ నాయక్,నాయకులు రతన్ నాయక్,జబర్ నాయక్,లక్ష్మణ్ నాయక్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

-పోస్టు చేసిన వ్యక్తితో పాటు గ్రూప్ అడ్మిన్‌పై కూడా కేసు

-నందిగామ సిఐ సురేష్ హెచ్చరిక

నందిగామ ఆగస్టు2,ప్రభాతవార్త :
సోషల్ మీడియా వేదికగా ఎవరైన ఆసత్యపు ప్రచారాలు,వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ హెచ్చరించారు.బుదవారం నందిగామ పోలీస్ స్టేషన్‌లో యువకులను ఉద్దేశించి మాట్లాడారు...ఇటీవల రెండు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగోట్టె విధంగా సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని దీనివల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశాలున్నాయని అన్నారు. శాంతి భద్రతలకు ఎవరైన విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని, ఎంతటి వారైన చర్యలు తప్పవని హెచ్చరించారు.రెండు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టె విధంగా వ్యాఖ్యలు చేసిన పోస్టులు పెట్టిన వ్యక్తితో పాటు ఆ గ్రూప్ అడ్మిన్‌పై కూడా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అవసరమైతే వారిపై కేసు కూడా నమోదు చేస్తామని చెప్పారు.సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ,సైబర్ నేరాలు జరిగే తీరును మనం అర్థం చేసుకున్నప్పుడే వాటి బారిన పడకుండా జాగ్రత్త పడోచ్చని ఆయన సూచించారు.ఆ సాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా ఎల్లప్పుడు ఉంటుందని ,ఎవరికైన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు అందించాలని ,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఆసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతారని స్పష్టం చేశారు.

కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చిన్న శేఖర్

శంకర్‌పల్లి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుండా చిన్న శేఖర్.

శంకర్‌పల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త: శంకర్‌పల్లి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గుండా చిన్న శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శైవ క్షేత్రమైన నాగిరెడ్డిపల్లిలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. గత నెల 24న శంకర్‌పల్లిలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో సభ్యులందరి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షుడు గుండా చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ సభ్యులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ తరఫున భవిష్యత్తులో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమ కార్యవర్గానికి అందరు సహకరించాలని కోరారు. మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్ మాట్లాడుతూ యువకులు ముందుకు రావడం శుభ పరిణామమని అన్నారు. నూతన కార్యవర్గానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షుడిగా మాశెట్టి నరేష్‌కుమార్, సెక్రటరీగా దారం వెంకటేశం, జాయింట్ సెక్రటరీగా గార్లపాటి వినోద్, కోశాధికారిగా మిర్యాల నాగరాజు, సభ్యులుగా నారాయణమూర్తి, దారం సురేష్, గార్లపాటి రాజు, సంఘ సలహా సభ్యులుగా రాజేశ్వర్, శివకుమార్, మోహన్, వేణుగోపాల్, నాగలింగం నియమితులయ్యారు. కార్యక్రమంలో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ సంఘ సభ్యులందరు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు, అగస్టు 2, ప్రభాతవార్త: గ్రామాల వారిగా ఈనెల 2 వ తేదీ నుండి 21 వతేదీ వరకు జరుగుతున్న ఉచిత పశువైద్య శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు డా రేవతి, డా,శేక్‌షైన్, డా సంధ్యా లు తెలిపారు. కందుకూరు, రాచులూరు, లేమూరు పశువైధ్య కేంద్రాల పరిదిలోని గ్రామాల వారిగా ఏర్పాటు చేసిన వైద్య బృందాలు పశువులకు గాలికుంటు వ్యాది నివారణ టీకాలు, చర్మవ్యాది నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సమస్యల పరిష్కారానికి పల్లెబాట

షాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :
ప్రజాసమస్యల పరిష్కారానికి పల్లె పల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, పోతుగల్, సంకేపల్లిగూడ గ్రామాల్లో పల్లెపల్లెకు పట్నం అవినాష్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా ప్రజాసమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజ్, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. షాబాద్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ నర్సింగ్‌రావు, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అయూబ్, సర్పంచులు జంగయ్య, దర్శన్, ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, నాయకులు గణేష్‌గౌడ్, గోపాల్, సత్యనారాయణ, మునీర్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

మల్లారెడ్డిగూడ గ్రామంలో మహిళలతో మాట్లాడుతున్న జడ్పీటీసీ

కందుకూరు మండలానికి మహర్ధశ : మంత్రి సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, అగస్టు 2, ప్రభాతవార్త:
రాబోయే రోజులలో కందుకూరు మండలానికి మహర్దశ రానున్నదని ముఖ్య మంత్రి కేసిఆర్ చొరవతో ఈ ప్రాంతంలో ఫార్మాసిటి, మెట్రోరైలు, మెడికల్‌కాలేజి, వంద పడకల అసుపత్రి ఏర్పాటు కానున్నాయని రాష్ట్ర విధ్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బుదవారం అన్నోజిగూడ గ్రామంలో రూ 20 లక్షల వ్యయంతో నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మానానికి జెడ్పి చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి తో కలసి శంకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా స్తానిక సర్పంచ్ కాకి ఇందిరదషరథ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రజలు అభివృద్ధి సాదిస్తే గ్రామాలు అభివృద్ధి సాదిస్తాయని గ్రామాలు అభివృద్ధి సాదిస్తే రాష్ట్ర దేశం ప్రగతిలో ఉంటాయని నమ్మే వ్యక్తి తెలంగాణ ముఖ్య మంత్రి కేసిఆర్ అన్నారు. దానికోసం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా నిర్వహిస్తు ప్రగతి బాటలు వేశారని ఈరోజు తెలంగాణ రాష్ట్రం దేశానికే అదర్వంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పలాలను అందిస్తుందని అదేవిదంగా గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. అదేవిదంగా అనాదిగా ఉద్యోగ బద్రతలేని 20 వేల మంది విఆర్ఎ (కావలికార్లు) అలాగే సుమారు 45 వేల మంది అర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం మనసున్న మహరాజు ఒక్క కేసిఆర్ వల్లనే సాద్యమైందని పేర్కొన్నారు. గత పాలకుల నిర్మాకం వలన అన్ని రంగాలలో వెనుక బాటుకు గురైన తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాదించుకున్న తరువాత ప్రజల ఆశీర్వాదంతో అధకారం లోకి వచ్చిన ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం గత 9 సంవత్సరాల కాలంగా ప్రణాళికా బదంగా ముందకు సాగుతు అన్ని రంగా లలో ప్రగతి బాటన దూసుకు పోతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఏదైనా సాదించవచ్చని ఇది రుజువు చేస్తుంద

అన్నోజిగూడలో జిపి భవన నిర్మానానికి శంకుస్థాపన చేసిన మంత్రి సబితారెడ్డి

న్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం అనుబంద గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం వాటికి ప్రత్యేక నిదులు కేటాయించడం ప్రజల కోసం గ్రామపంచాయతీ భవనాలు, రైతులకోసం రైతు వేదికలు మహిళలకోసం డ్వాక్రా భవనాల ఏర్పాటు, పాటశాలల అభివృద్ధి ఇలా అన్ని రంగాల ప్రగతికి ప్రత్యేక కార్య క్రమాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజల అండ ఉన్నందువలననే ఇది సాద్యమైందని ఇదే విదంగా సాదించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుడాలంటే ప్రజలంతా కేసిఆర్ కు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలపాలని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపిపి మందజ్యోతి పాడు, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, స్తానిక ఎంపిటిసి యెల్లారెడ్డి, నాయకులు దషరథ, చిర్ర సాయిలు, గొర్రెంకల యాదయ్య, జంగయ్య, పారిజాత, సామయ్య, తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

సజావుగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

-సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

-ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్,అగష్టు 2ప్రభాతవార్త
ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టితో కృసి చేయాలని ఎంపీపీ ముద్దప్ప దేవ్‌ముఖ్ అన్నారు.బుధవారం స్దానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అద్యక్షతన కొనసాగిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది.ముందుగా మండలంలోని వివిధ శాఖల అధికారులు గత మూడు నెలల్లో నిర్వహించిన అభివృద్ధి పనులపై అంశాలపై నివేదికను చదివి వినించారు. అధికారుల నివేదిక చదువుతున్న సమయంలో సర్పంచ్‌లు,ఎంపీటీసీలు వారి పరిధిల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.విద్యుత్ శాఖ అంశంలో గ్రామాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పర్సాపూర్,ఇందనూర్ తదితర గ్రామాల సర్పంచ్‌లు సయ్యద్ అంజద్,బాల్‌రెడ్డి,శంకర్‌నాయక్‌లు అన్నారు.వేలాడుతున్న విద్యుత్ తీగల విషయంపై విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అంతేగాక గత సర్వసభ్య సమావేశంలోను ఈ ప్రస్తావన వినిపించినప్పటికి సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. రైతులకు సంభందించిన ట్రాన్స్‌ఫర్మార్‌ల మరమ్మత్తులకు మూడు రోజుల వ్యవధి తీసుకుంటున్నారని,విద్యుత్ అధికారులు అందుబాటులో లేకపోవడంతోనే రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ పరిష్కారించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సమావేశంలో సూచించిన సమస్యలు పరిష్కరించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.సమస్యలను పరిష్కరించుకునేందుకు సమావేశాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాలకు మంజూరైన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు ఆయా గ్రామాల్లో స్దలం ఎంపిక చేయకపోవడంతో

సమావేశంలో మాట్లాడుతు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

నిర్మాణాలు జరుగడం లేదని తెలిపారు.ఎంపీడీఓ,రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామ పంచాయతీ భవనాలకు స్దలాలను కేటాయించిలని సూచించారు.గ్రామపంచాయతీ భవనాల నిర్మాణా పనులు చేపట్టకుంటే రద్దు అయ్యే పరిస్దితి ఉంటుందని,ఇందుకుగాను తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అభివృద్ధి పనులు వెనక్కి వెళితే తిరిగి మంజూరీ కావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని గుర్తు చేశారు.వర్షాకాలం చెర్వులు,కుంటలు నీటితో నిండుకొని ఉన్నాయని,నిటిని కాపాడే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం కండ్లకలత వ్యాధి తీవ్రత పెరుగుతుందని,ప్రజలు జాగ్రత్తలు పాటించి వ్యాధుల బారి నుంచి కాపాడుకోవాలని సూచించారు.కండ్లకలతపై అవగాహన కల్పిస్తే కొంత వరకు ప్రజలు చైతన్యం కావచ్చని పేర్కొన్నారు.ఎన్నికల కాలం సమీపిస్తుండడంతో బహుషా ఇదే చివరి సమావేశం కావచ్చని,ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో వెల్లడం జరుగుతుందని,ఇందుకుగాను అధికారులు ప్రత్యేక బాధ్యత వహించి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ముందు హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.సమావేశంలో వైఎస్ ఎంపీపీ రహిమత్‌ఖాన్,ఎంపీడీఓ పాండు,ఎంఈఓ రాంరెడ్డి,సీడీపీఓ జయరాంనాయక్,ఎంపిటీసీలు,సర్పంచ్‌లుతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ బారి నుంచి పొలాన్ని కాపాడండి

శంకర్‌పల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:
ధరణిలో భూమి విస్తీర్ణం సవరించడంలో ఆలస్యం అవుతున్న కారణంగా చుట్టుపక్కల వారు తన భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్ గ్రామానికి చెందిన తోల్కట్ట నారాయణ శంకర్‌పల్లి తహసీల్దార్‌ను కోరారు. ధరణిలో విస్తీర్ణం సవరణ వేగంగా పూర్తి చేసి తన భూమి దురాక్రమణకు గురికాకుండా చూడాలని, ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. సర్వే నెం.22బై ఇ బై 4 బై 1 బై 2 ఖాతా నెంబర్ 21లో ఎ3.18 గుంటల భూమి విస్తీర్ణం నమోదు కావాల్సి ఉండగా, కేవలం ఎ2.16 గుంటల భూమి మాత్రమే నమోదు అయ్యిందని తెలిపారు. పక్కన ఉన్న రైతులు తన పొలాన్ని ఆక్రమించుకోవడం వల్లే ఇలా జరిగిందని ఆయన తహసీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన న్యాయం చేయాలని కోరారు. అలాగే మహ్మద్ అలీ సిద్దిక్ అనే వ్యక్తికి అతను కొన్న పొలం కన్నా ఎక్కువ పొలం నమోదు చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా ధరణి ద్వారా భూమి రైతుగా కొనసాగుతూ, అదే భూమిని ఓపెన్ ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఈసిలో చూపిస్తోందని తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కూడా ఈ ప్లాట్లు రిజిష్టర్ అవుతున్నాయని తెలిపారు. ధరణిలో రైతుగా కొనసాగుతూ, ప్లాట్లు విక్రయం చేయడం వల్ల ప్లాట్లు కొన్నవారు సైతం ఇబ్బంది పడుతున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేయాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలి

బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న చైర్మన్ రాంపాల్, ఎస్సై బల్‌రాంనాయక్

ఆమనగల్లు, ఆగస్టు02, ప్రభాతవార్త:
జీవకోటి మనుగడలో వృక్షాలు ప్రధాన భూమికను పోషిస్తాయని మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, ఎస్సై బల్‌రాంనాయక్‌లు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని, మొక్కలు నాటి విధిగా వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని వారు కోరారు. చిన్నతనం నుండే మొక్కల పెంపకం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన బుధవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ రాంపాల్‌నాయక్, ఎస్సై బల్‌రాంనాయక్‌లు స్థానిక కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు, వృక్షాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

వర్గీకరణపై కేంద్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

ఆమనగల్లు నుండి బయలుదేరుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఆమనగల్లు, జూలై02, ప్రభాతవార్త: గతంలో మాదిగల ఏబిసీడి వర్గీకరణ చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు పులికంటి మైసయ్య, మల్లెపోగు మల్లేశ్‌లు డిమాండ్ చేశారు. వర్గీకరణను విషయంలో కేంద్ర ప్రభుత్వం మాదిగలను వంచిస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించతలపెట్టిన మాదిగల విశ్వరూపం మహాసభకు ఆమనగల్లు మండలం నుండి పెద్దఎత్తున ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్ళారు. సభ నిర్వహణతో మాదిగల డిమాండ్‌ను మరోసారి కేంద్ర ప్రభుత్వానికి చాటి చెబుతామని వారు పేర్కొన్నారు. వస్పుల సాయిలు, చిన్నరాములు, బాలయ్య, బాలయ్య, పెద్ద రాములు, మహేశ్, వేణు, నర్సింహ్మ, బలరామ్, పోచయ్య, భరత్ తదితరులు ఉన్నారు.

మైసమ్మగుడి నిర్మాణానికి కెఎస్ఆర్ విరాళం

దోమ.ఆగస్టు 2 ప్రభాతవార్త :
మండల పరిదిలోని గుండాల్ గ్రామములో మైసమ్మ గుడి పున:నిర్మాణం చేసెందుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు.ఈ విషయంపై గ్రామస్తులు కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ బిజెపి నాయకులు శరత్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించగా బుదవారం నాడు గ్రామములోని మైసమ్మగుడి నిర్మాణంను పరిశీలించారు.గ్రామస్తుల కోరిక మేరకు గుడి నిర్మాణం కోసం 25000 వేలు విరాళం అందించారు.ఈ కార్యక్రమములో మండల బిజెపి అద్యక్షులు రాంరెడ్డి,ఎంపిటిసి బసప్ప,కార్యదర్శి మల్లేశం,గుడినిర్మాణ అద్యక్షులు రామన్న మాదిగ,బిజెపి నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి,బూత్ అద్యక్షులు నందు,దోమ శ్రీనివాస్,దస్తయ్య, చెన్నయ్య, రమేశ్, కాశయ్య, ఆశప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న శరత్‌కుమార్‌రెడ్డి.

తలకొండపల్లి మండలంలో ఎస్సై పోస్టులకు నలుగురి ఎంపిక

-దేవుని పడకల్‌లో ఒకే గ్రామంలో ముగ్గురు సెలెక్ట్

తలకొండపల్లి ఆగస్టు2,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సబ్‌ఇన్స్ పెక్టర్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో నలుగురు అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారు.మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో ఒక అమ్మాయి,ఇద్దరు అబ్బాయిలు సబ్ ఇన్స్‌పెక్టర్ పోస్టులకు సెలెక్ట్ కావడం పట్ల గ్రామస్తులు ఆనందోత్సవం వ్యక్తం పరుస్తున్నారు. పడకల్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజయ్య గౌడ్ పెద్ద కూతురు మానస,ఇదే గ్రామానికి చెందిన మార్కండేయ కుమారుడు శివరాం,కాడెమోని నరసింహ పెద్ద కుమారుడు శివ,అదే విధంగా ఖానాపూర్ గ్రామానికి చెందిన గోగి కార్ మౌనికలు సెలెక్ట్ కావడంతో మండల ప్రజలు ఆనంద ఉత్సవానికి గురవుతున్నారు.ఎస్సై ఉద్యోగాలకు నియామకమైన నలుగురు అభ్యర్థులు నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనని చిన్నప్పటి నుంచి కష్టపడి ప్రభుత్వ పాఠశాలలో చదివి చివరకు సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా నియామకం కావడం వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. పడకల్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజయ్యకు ముగ్గురు కూతురులు ఉండడంతో పెద్ద కూతురు మానస సెలెక్ట్ కావడం పట్ల తలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అభినందించారు.రంగారెడ్డి జిల్లాలోని తమ గ్రామానికి పేరు తెచ్చారని ఆనందం వ్యక్తపరుస్తున్నారు.అనంతరం వారి ఇంటి వద్దకు వెళ్లి ఉప సర్పంచ్ రాజమౌని తిరుపతి,స్వామి గౌడ్,రాజుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఖానాపూర్‌లో సెలెక్ట్ అయిన మౌనికను సర్పంచ్ వెంకట్రాంరెడ్డి,శాలువాతో ఘన సన్మానం చేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

తలకొండపల్లి ఆగస్టు2,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన సప్పిడి అంజయ్య మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన సప్పిడి అంజయ్య ఖానాపూర్ గ్రామంలోని స్వగృహంలో మంగళవారం రాత్రి మృతి చెందాడు.అనంతరం అతని కుమారులు మల్లయ్యకు వ్యక్తిగతంగా 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట కసిరెడ్డి సోదరుడు వెంకటరెడ్డి,బాబా,విజయ్ రాథోడ్,తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

-రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించిన సర్పంచ్

నందిగామలో రహదారి విస్తరణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామ ఆగస్టు2,ప్రభాతవార్త :
మండల కేంద్రమైన నందిగామలో మహాత్మగాంధీ విగ్రహం నుండి బైపాస్ రహదారి వరకు ఎన్ఆర్ఈజిఎస్,సిడిఎఫ్ నిధులు సుమారు కోటి రూపాయలతో చెపడుతున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు గ్రామస్థులందరూ తోడ్పాటు నందించాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నందిగామ గ్రామంలో రహదారి విస్తరణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల కేంద్రంగా ,పారిశ్రామిక ప్రాంతంగా,శరవేగంగా అభివృద్ధి చెందుతూ మిని ఇండియాగా మారిన నందిగామను అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో సర్వతోముఖాభివృద్ధి దిశగా మార్చమని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆదేశించినట్లు చెప్పారు.ఇరుకుగా ఉన్న రహదారితో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా డబుల్ రోడ్డుగా హైటెక్ హంగులతో నిర్మాణం చేయాలని,నిదులు సరిపడక పోతే తన నిధుల నుండి కేటాయిస్తానని ఎమ్మెల్యే బరోసా ఇచ్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.మండల కేంద్రం అభివృద్ధికి కృషి చేసునతన్న ఎమ్మెల్యేకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బి.శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ చింపోటీ కృష్ణా గౌడ్,నెరేళ్ల బాల్ రెడ్డి,ఉమ్మెంతాల స్వామి,పాల్మకుల పెంటయ్య గౌడ్,గడ్డమీది శ్రీనివాస్,వెంకటేష్ గౌడ్,నర్సింహ్మా రెడ్డి,తదితరులు ఉన్నారు.

ఆర్థిక స్థిరత్వం మహిళలతోనే సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 2,(ప్రభాతవార్త):
ఆర్థిక స్థిరత్వం మహిళలతోనే సాధ్యమౌతుందని షాద్‌నగక్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

-మండల ఇంచార్జీ పశువైద్యాధికారి హరిప్రియ

కెరెల్లి గ్రామంలో టీకాలు చేస్తున్న డాక్టర్ హరిప్రియ

ధారూర్ ఆగస్టు2,ప్రభాతవార్త :
పశుపెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని మండల ఇంచార్జీ పశువైద్యాధికారి సి.హరిప్రియ సూచించారు.మండల పరిధిలోని నాలుగు బృందాలుగా ఏర్పడి రుద్రారం,మైలారం,ధారూర్ స్టేషన్, కేరెల్లీ గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పశువులకు బుధవారం వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా 763 పశువులకు టీకాలు వేశామన్నారు.సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు.4 నెలలు పైబడిన లేగ దూడలను తప్పకుండా వేయించుకోవాలన్నారు.ఈ అవకాశాన్ని పశుపెంపకం దారులు సద్వినియోగం చేసుకొని తమ పశువులను వ్యాధుల నుంచి రక్షించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత,శ్యామ్ రావు యాదవ్,రమేష్,శ్రీనివాస్,అనంతి,పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్ కవర్లు పంపిణీ

తాండూరు టౌన్ ఆగస్టు2,ప్రభాతవార్త :
ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహకారంతో బీఆర్ఎస్వీ విభాగం వికారాబాద్ జిల్లా నాయకులు దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 741 మంది విద్యార్థులకు బస్ పాస్ కవర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ...ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.అందులో భాగంగానే బస్సు పాస్ కవర్లు పంపిణీ చేస్తున్నామన్నారు.విద్యార్థులు బస్‌పాసులను కవర్లలో భద్రపరుచుకోవాలని కోరారు.రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టబోతున్నారని తెలిపారు.బస్సుపాస్ కవర్లు పంపిణీ చేసినందుకు కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి విద్యార్థి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి

బీరోల్ గ్రామంలో గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నర్సింహారెడ్డి,

కోట్‌పల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీతోనే పలు అభివృద్ధి పనులు సాధ్యం అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామంలో గ్రామ కమిటీలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చి ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పేదల ఇందిరమ్మ ఇల్లు, రైతులకు ఒకేసారి రుణామాఫీ, వంటి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి చేయలనే ఉద్దేశ్యంతో దేశమంతటా జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం తీసుకరావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్, బిజెపీ పార్టీలు చేసింది ఏమి లేదని ప్రజలందరు గమనిస్తున్నారన్నారు.గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఖాజాపాషను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ అన్సారీ, బీసీ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శశి, నాయకులు మహిపాల్‌రెడ్డి, రాంచెంద్రరెడ్డి, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్,రాంపూర్ మాజీ సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, బీరోల్ మాజీ ఉప సర్పంచు తలారీ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, ఏసు, కోట్‌పల్లి యూత్ అధ్యక్షులు అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

విద్యార్థుల పఠనశక్తిని పెంపొందించాలి

-మండల విద్యాధికారి చంద్రప్ప

బంట్వారం మండల కేంద్రంలో ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతుల సమావేశంలో మాట్లాడుతున్న మండల విధ్యాధికారి చంద్రప్ప

కోట్‌పల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త : ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పని చేస్తూ పఠన శక్తి పెంపోందించాలని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. బుధవారం నాడు బంట్వారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రాథమిక విద్యలో విద్యార్థులకు చదవడం, రాయడం ప్రాథమిక అంశాలు చదవడం వల్ల విద్యార్థులు తమ చూట్టు ఉన్న పరిసరాలను అర్థం చేసుకోగలుగుతారన్నారు. పిల్లల ప్రతి స్పందనలు, పదాల ఆధారంగా రాతాంశాలు అభ్యాసన పత్రాల రాత విషయాలు, వర్కుషిట్ ఆధారంగా ప్రాజెక్టు పని పాత పద్ధతి, లఘు పరీక్ష వారంతపు పరీక్ష అధారంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

జిల్లా యాదవ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్

బొంరాస్‌పేట్,ఆగస్టు2,ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక ప్రధానకార్యదర్శిగా దుద్యాల్ మండలంకు చెందిన పి రాఘవేందర్‌ను రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు యాదయ్య అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించి నియామకపత్రంను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధానకార్యదర్శి బాధ్యతను అప్పగించినందుకు నమ్మకంతో పనిచేసి యాదవుల అభివృద్ధి కోసం కృషిచేస్తాను అన్నారు.తనను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్,ఆగస్టు 02 ప్రభాతవార్త :
బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రజల పాలనకు సౌలభ్యం కోసం సీఎం కెసిఆర్ నూతనంగా తండాలను, గ్రామాలను, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజలకు పాలన మరింత చేరువ చేశారని వారు తెలిపారు. కడ్తాల్ మండలంలోని గోవిందపల్లి, ఎక్వాయిపల్లి, మర్రిపల్లి, ముద్విన్ గ్రామాలలో గ్రామ పంచాయతీ, యాదవ, గౌడ భవన నిర్మాణ పనులు, బిటి, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు మండల ప్రజా ప్రతినిధులు, స్థానిక సర్పంచ్‌లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ ఉద్యమం చేసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టించి తెలంగాణ సాధించిన మహాపురుషులు కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం బిఆర్ఎస్ అన్ని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. రైతన్న సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి రైతుబంధు, రైతుభీమా సకాలంలో ఎరువులు ఉచిత విద్యుత్‌తో పాటు రైతు వేదికలు నిర్మాణం చేపట్టి దేశ చరిత్రలో రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు వికలాంగుల పెన్షన్ అందిస్తూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు మనందరం అండగా ఉండాలని వారన్నారు. తాగునీటికి మహిళలకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకం చేపట్టి ఇంటింటికి నీరందిస్తూ కృష్ణ, గోదావరిలను ఏకంచేస్తూ ప్రతి గుంటకు ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అభి



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వృద్ధి ధ్యేయంగా ప్రగతి కార్యక్రమంలో పల్లెలు పట్టణాలను తలపించే విధంగా ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలతో పాటు గ్రామాలను సర్వ సుందరంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, సర్పంచ్‌లు రవిందర్, సుగుణ సాయిలు, భాగ్యమ్మ జంగయ్యగౌడ్, భారతమ్మ నరసింహగౌడ్, గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు పలకుర్ల ఉమావతి బుగ్గయ్యగౌడ్, లచ్చిరాంనాయక్,నిర్మల కాశినాథ్‌రెడ్డి, ప్రియ రమేష్, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, ఉపసర్పంచ్ ఎల్లగౌడ్, ఇర్షద్, గ్రామ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదు

మేడ్చల్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

-మేడ్చల్‌ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే
-మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

మేడ్చల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :
మేడ్చల్ మున్సిపాలిటిలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని పలు వార్డులో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా 8వ వార్డులో వర్షానికి కూలిపోయిన ఇండ్లను బాగు చేసుకోవడానికి గాను బాధితులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వికలాంగులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పుడు మేడ్చల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ప్రస్తుతం చేసిందేమి లేదని అరోపించారు. రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమి లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి మోసం చేశాడని, డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని, ఇంటింటికో ఉద్యోగం ఎటుపోయిందని ప్రశ్నించారు. మేడ్చల్ మున్సిపాలిటిలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కాక మూడేండ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేదని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఫాంహౌజ్ నుండి సీఎం కేసీఆర్ బయటకు వచ్చి రైతులు, పేద ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకోవాలని, మాజీ సీఎం వైఎస్సార్ లాంటి ముఖ్యమంత్రిని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి పేద ప్రజల కష్టాలు తీర్చనుందని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నానని, మేడ్చల్ నియోజకవర్గ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది పార్టి హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ చాపరాజు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వర్దారెడ్డి, మాజీ సర్పంచ్‌లు నరేందర్, యాదగిరి, ఏ బ్లాక్ అధ్యక్షుడు పోచయ్య, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, మేడ్చల్ మున్సిపల్ యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు పి ఆర్ లక్ష్మణ్, నాయకులు మల్లేష్ గౌడ్, కొండల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజు, సాయి గౌడ్, మాణిక్యారెడ్డి, సుధాకర్, బలరాంరెడ్డి, నాగార్జునరెడ్డి, సాయి, మోహన్, సత్తయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 2,(ప్రభాతవార్త):
భారత దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర, చౌదరిగూడ గ్రామాల్లో రైతు వేదికలను ఎమ్మెల్యే ప్రారంబించారు. అలాగె ముష్టిపల్లి, జిల్లెడు గ్రామాల్లో నూతన పంచాయితీ భవణాలకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అబివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే అందకారం అవుందన్న నాయకులకు నేడు 24గంటల వెలుతురిస్తుంది తెలంగాణ అని అన్నారు. నాడు ఎగతాలి చేసిన వారందందరికి నేటి కేసిఆర్ ప్రభుత్వం చెప్పపెట్టులా పనులు చేసి చూసిస్తుందని అన్నారు. గ్రామాలను పట్టణాలుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన పెర్కొన్నారు. గ్రామాలను సుందరంగ యార్చి ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ పరిపాలనను పక్క రాష్ట్రాలు సైతం మెచ్చుకుంటున్నట్లు ఆయన వివరించారు. మహారాష్ట్రలో తెలంగాణ పథకాలు అమలు చేయాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన పెర్కొఆన్నరు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్ర వెల్లినప్పుడు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వివిరించారు. రాబోయే

ఎదిర గ్రామంలో రైతు వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎదిర, ఇంద్రానగర్ గ్రామాల్లో వర్షానికి కూలీపోయిన ఇళ్ల బాదితులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, జడ్పిటీసి బంగారు స్వరూప, ఏడిఎ రాజరత్నం, ఎంపిడిఓ మహేష్‌బాబు, డిఈ జిరంజీవులు, ఎఈ గౌతమ్, సర్పంచ్‌లు బాబురావు, బాల్‌రాజు, గోపాల్, హరినాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హాఫీజ్, శ్రీధర్‌రెడ్డి, నాయకులు కొండి యాదయ్య, నర్సింహులు, శేఖర్, కోనేరు నర్సింగరావు, వెంకటేష్, చంద్రబాబు, మోత్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్

ఎస్‌ను సన్మానిస్తున్న మండల బిఆర్ఎస్ నాయకులు

పెద్దేముల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:
గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎస్ఐ కాశీనాథ్‌ను మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వెంకటేష్‌చారీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి,సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్ తదితరులు కోరారు. పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో ఇటివల పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కాశీనాథ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు భాధ్యతగా కృషిచేయాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఎస్ఐ కాశీనాథ్‌ను సన్మానించిన వారిలో మండల బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సి.రంగయ్య, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చంద్రయ్య, గోవర్ధన్, పాష, పాండు నాయక్, శ్రావన్, వెంకట్, హైదర్, శాంతప్ప, రమేష్, చిన్నారెడ్డి,శంకర్, మన్‌సాన్‌పల్లి యంపిటిసి రవి, పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, ఉపాధ్యాక్షులు శేఖర్,కార్యదర్శి వెంకట్, సీనియర్ నాయకులు మట్ట శ్రీనివాస్, రాములు, ఎల్లప్ప, రాంచెందర్, రమేష్, వెంకట్, సమృద్ధి, యువనేతలు లక్ష్మన్, అంజి యాదవ్,మాదవ్‌రెడ్డి, గేల్, నర్సిములు, శ్రీను, మల్లేశం, నగేష్, రాము, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుచేసే రైతులకు ప్రభుత్వ రాయితీ

-ఎడిఎ శంకర్ రాథోడ్,ఎఓ తిప్పేస్వామీ

బొంరాస్‌పేట్,ఆగస్టు2,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ రైతువేదికలో ఎడిఎ శంకర్ రాథోడ్ ఎఓ తిప్పేస్వామీ అధ్వర్యంలో ఎఈఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయిల్‌ఫామ్ సాగుచేసే రైతులకు ప్రభుత్వం నుండి రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు.రైతులు ఒక ఎకరా ఆయిల్‌ఫామ్ సాగుచేస్తే ఒక ఎకరాకు 50వేలు,ఎక్కువ సాగుచేస్తే 6లక్షల రాయితీ ఇవ్వడం జరుగుతుందని,12 ఎకరాల వరకు రాయితీ ఉంటుందని వారు తెలిపారు.అలాగే కోత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు ఆగస్టు 4వ తేది వరకు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఎఈఓలు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.పంటలను నమోదు చేసుకోవడం ద్వార రైతులు తమ పంటలను అమ్ముకునేందుకు ఇబ్బందులు ఉండవని పంటలు నష్టపోయినప్పుడు ఇబ్బందులు ఉండవన్నారు.ఈ కార్యక్రమంలో ఎఈఓలు మోహినోద్దీన్,శైలజ,స్వాతి,రేణుక,హేమ తదితరులు పోల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ శంకర్ రాథోడ్.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు.

బొంరాస్‌పేట్,ఆగస్టు2,ప్రభాతవార్త :
బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలన అంగన్‌వాడి సిబ్బంది ఘనం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు నిరహించడం జరుగుతుందని,ప్రతి గర్భిణి కూడా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు.అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలను పట్టించాలని తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు.తల్లిపాలు తాగించడం వలన పిల్లలకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, శ్రీను, ఎఎన్ఎం పుష్పలత,అంగన్‌వాడి సిబ్బంది సుజాత,గౌషియాబేగం, ఆశ కార్యకర్తలు నర్స మ్మ,అనురాధ,మహిళలు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, ఆగస్టు 2, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపుతో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ ఖదీర్ ఆధ్వర్యంలో బుధవారం ఫరూఖ్‌నగర్ మండలంలోనని నార్లగడ్డ తండా, గిరాయిగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు ఖదీర్ స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా అధికార పార్టీ నియంత పాలనను ఎండగడుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు గణేష్ రాథోడ్, గ్రామ అధ్యక్షుడు జగన్, ఆర్.ఎం.పి రవినాయక్, గోపాల్, నరేష్, శంకర్, బలరాం, శ్రీకాంత్, కదర్, రాజేందర్‌రెడ్డి, శేఖర్, దశరథ్, చించోడ్ బాబా, డీప్యూటీ సర్పంచి రమేష్, సమ్య, ఎడ్ల రాజు, రుస్తుం గిరి, లౌడియ సంతోష్, అంజద్, సలావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వండి : సర్పంచ్ వసంత

మంత్రి సబితారెడ్డిని కలిసిన కొత్తూరు సర్పంచ్ వసంతక్రిష్ణాగౌడ్

కందుకూరు, అగస్టు 2, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిదులు అందించి గ్రామాభివృకి సహకారం అందించాలని కోరుతు కొత్తూరు సర్పంచ్ పల్లె వసంత క్రిష్ణాగౌడ్ బుదవారం మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి (765) నుండి గఫూర్‌నగర్ నగ్రామం వరకు రోడ్డు విస్తరణ, గ్రామంలో అంతర్గత రోడ్లు ఏర్పాటు, పేదలకు నివేశన స్తలాలు ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కరించాలని మంత్రి కి విన్నవించారు. ఈ విషయమై మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారని సమస్యలతో కూడిన పూర్తియి సమాచారాన్ని లికిత పూర్వకంగా అందించాలని దానిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని చెప్పారని సర్పంచ్ వసంతక్రిష్ణాగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పల్లెక్రిష్ణగౌడ్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్, రవీందర్, యాదగిరి, శేఖర్, నిరంజన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో తగాదాల సమస్యను పరిష్కరించండి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కలుసుకున్న కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

ఆమనగల్లు, ఆగస్టు02, ప్రభాతవార్త:
కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న తగాదాలను చొరవ చూపి వాటి పరిష్కారానికి కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోరారు. పార్టీలో నెలకొన్న విభేధాలను పరిష్కరించి అందరినీ ఏకతాటిపై తీసుకురావల్సిన ఆవశ్యకత ఉందని, ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో విభేధాలు పార్టికి తీవ్ర నష్టంగా పరిణమించే అవకాశాలు ఉన్నాయని వారు కిషన్‌రెడ్డికి సూచించారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, పట్టణాల పార్టీ అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకున్నారు. వెల్దండ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భూపతిరెడి, ఆమనగల్లు మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, గుమ్మకొండరాజు, మాడ్గుల మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, లాలయ్య గౌడ్, శ్రీను, దోనాదులకుమార్, రూపం వెంకట్‌రెడ్డిలతో కూడిన బృందం కిషన్‌రెడ్డిని కలిశారు. కాగా కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ తీరుతెన్నులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ

ప్రమాదకరంగా మారిన డ్రైనేజీపై కప్పు దృశ్యం

శంషాబాద్ ఆగస్టు2,ప్రభాతవార్త :
శం